

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 23-11-2025 | సంపుటి - 24 | సంచిక -187 | రూ : 4 | పేజీలు: 8







ప్రజాస్ఫూర్తి
PRAJASPOORTHI TELUGU DAILY
తెలుగు దినపత్రిక
PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 23-11-2025 | సంపుటి - 25 | సంచిక -187 | రూ : 4 | పేజీలు: 8

### జీ20 వేదికగా ప్రధాని మోదీ

# 4 కీలక ప్రతిపాదనలు




3లో

- జీ20 సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగం
- సాంప్రదాయ విజ్ఞానం కోసం 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ' ఏర్పాటుకు సూచన
- ఆఫ్రికాలో 10 లక్షల మంది శిక్షకుల తయారీకి ప్రత్యేక కార్యక్రమం
- డ్రగ్స్-టెర్రర్ నెట్‌వర్క్‌పై ఉమ్మడి పోరుకు ప్రపంచ దేశాలకు పిలుపు
- ఆరోగ్య అత్యవసర సేవల కోసం గ్లోబల్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటుకు ప్రతిపాదన




3లో

### సత్యసాయి సిద్ధాంతానికి

# టెక్నాలజీ జోడింపు..

2047 నాటికి భారత్ నంబర్ వన్: చంద్రబాబు

- సాయి సిద్ధాంతాలకు ఆధునిక సాంకేతికతను జోడించి ముందుకు సాగుతామన్న సీఎం
- భవిష్యత్ టెక్నాలజీలన్నింటినీ ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొస్తామని వెల్లడి
- సాయి స్ఫూర్తితో సంపన్న, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మిద్దామని పిలుపు




### తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో

# అంతటి చైతన్యవంతులు

- అందెశ్రీ సంతాప సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కవులు, కళాకారులు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్న ముఖ్యమంత్రి
- తెలంగాణ ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని వ్యాఖ్య



3లో

### మిస్ యూనివర్స్

# 2025పై వివాదం...

విజేతను ముందే ఫిక్స్ చేశారన్న జడ్జి!

- మిస్ యూనివర్స్ 2025 పోటీపై రిగ్గింగ్ ఆరోపణలు
- విజేతను ముందే నిర్ణయించారన్న జడ్జి ఒమర్ హార్ఫౌచ్
- యజమాని, విజేత తండ్రి మధ్య వ్యాపార ఒప్పందాలే కారణమని ఆరోపణ
- జడ్జి ఆరోపణలను ఖండించిన మిస్ యూనివర్స్ యాజమాన్యం
- ఒమర్‌ను తామే తొలగించామని స్పష్టం చేసిన సంస్థ




3లో

# సత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత అదే!



3లో

- పుట్టపర్తి శ్రీ సత్యసాయి వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న మంత్రి లోకేశ్
- విలువలతో కూడిన విద్యను అందించడం వర్సిటీ ప్రత్యేకత అని కొనియాడిన మంత్రి
- ధైర్యం, త్యాగం, ఆధ్యాత్మికతకు రాయలసీమ ప్రతీక అని వ్యాఖ్య
- 'లవ్ ఆల్, సర్వ్ ఆల్' అనే బాబా నినాదాన్ని జీవితంలో భాగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపు

### ట్రంప్‌ను కలిసిన న్యూయార్క్ మేయర్ మమ్దానీ...

# శశిథరూర్ ఆసక్తికర పోస్టు

- ఎన్నికల సమయంలో పరస్పరం విమర్శించుకున్న ట్రంప్, మమ్దానీ
- ఇటీవల ఇరువురి స్నేహపూర్వక భేటీ



3లో

## సత్యసాయి సిద్ధాంతానికి టెక్నాలజీ జోడింపు...

# 2047 నాటికి భారత్ నంబర్ వన్: చంద్రబాబు

2047 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలపడమే లక్ష్యమని, శ్రీ సత్యసాయి అందించిన మానవతా విలువలకు ఆధునిక సాంకేతికతను జోడించి ఈ లక్ష్యాన్ని సాధిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పట్టభద్రులైన విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విలువల ఆధారిత విద్య, వ్యక్తిత్వ నిర్మాణమే కేంద్రంగా పనిచేస్తున్న సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని చంద్రబాబు అన్నారు. "భగవాన్ బాబా అందించిన విశిష్ట విద్యా విధానానికి ఇక్కడి విద్యార్థులే ప్రతిరూపాలు. క్రమశిక్షణ, ప్రేమ, సేవ అనేవే విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ భాషలని బాబా చెప్పారు. ఆయన మన కోసం 'సాయి సిద్ధాంతాన్ని' ఇచ్చి వెళ్లారు. ఈ సిద్ధాంతాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలి" అని పిలుపునిచ్చారు. సత్యం, కరుణ, నిజాయతీ వంటి విలువలను ఆచరిస్తూ సమాజ సేవ చేయాలని పట్టభద్రులకు సూచించారు.భారతదేశం సాధిస్తున్న ప్రగతిని వివరిస్తూ, 1991 ఆర్థిక సంస్కరణలు, 1990లలో వచ్చిన సాంకేతిక పురోగతి దేశాన్ని మార్చేశాయని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం 10వ స్థానం నుంచి 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని గుర్తుచేశారు. "2047 నాటికి ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా అవతరిస్తాం. దీనికోసం కృత్రిమ మేధ (AI), డేటా సెంటర్లు, క్వాంటం, ఏరోస్పేస్, సెమీకండక్టర్ వంటి భవిష్యత్ రంగాలపై దృష్టి సారిస్తున్నాం" అని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలను వివరిస్తూ, "దేశంలో ఉన్న అన్ని ఫ్యూచర్ టెక్నాలజీలను ఏపీకి తీసుకొస్తున్నాం. సీఐఐ సదస్సు ద్వారా




రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాం, దీనివల్ల 16 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో రాష్ట్రంలో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది" అని ప్రకటించారు. "ఒక కుటుంబంఒక పారిశ్రామికవేత్త, ఒక కుటుంబం ఒక ఏఐ టెక్నీషియన్" అనే సిద్ధాంతంతో పనిచేస్తున్నామని, దేశంలో తెలుగు వారిని నంబర్ వన్ గా నిలపాలన్నదే తన ఆకాంక్ష అని స్పష్టం చేశారు. యువతే దేశానికి సంరక్షకులని, ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో విలువలను పాటిస్తూ ముందుకు సాగాలని చంద్రబాబు ఉద్బోధించారు. బాబా స్ఫూర్తితో ఆరోగ్యవంతమైన, సంపన్నమైన, సంతోషకరమైన సమాజాన్ని (హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ) నిర్మించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ వంటి ప్రముఖులు పాల్గొనడం సత్యసాయి బాబా గొప్పతనానికి నిదర్శనమని కొనియాడారు.

## సత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత అదే!: మంత్రి నారా లోకేశ్

విలువలతో కూడిన విద్యను అందించడమే శ్రీ సత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత అని, ఇదొక ఆధునిక గురుకులం అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రశంసించారు. రాయలసీమ గడ్డ ధైర్యానికి, త్యాగానికి, ఆధ్యాత్మికతకు ప్రతీక అని ఆయన అభివర్ణించారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవ కార్యక్రమం ప్రశాంతి నిలయంలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గౌరవ అతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

బాబా ప్రేమ, కరుణకు నిలయం ప్రశాంతి నిలయం

ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని లోకేశ్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "పుట్టపర్తిని సందర్శించే ప్రతి హృదయంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ప్రేమ, కరుణ, ఆధ్యాత్మిక శక్తి ప్రకాశిస్తుంది. ఆయన అందించిన సేవలు దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం చేరాయి. ఎన్నో గ్రామాలకు తాగునీటి సరఫరా కార్యక్రమాలు, వేలాది మందికి ఉచిత వైద్య సేవలు అందించడమే కాకుండా, లక్షలాది మందికి దైవిక అనుభూతిని పంచారు" అని లోకేశ్ గుర్తుచేశారు.

**రాయలసీమ ధైర్యానికి ప్రతీక**

రాయలసీమ పవిత్ర భూమి అని, ఈ నేల ధైర్యం, నిరాడంబరత, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని మంత్రి అన్నారు. "ప్రపంచానికి ఆధ్యాత్మిక కిరణంగా నిలిచిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఈ గడ్డపైనే జన్మించారు. ఆయన దార్శనికత, కరుణ ఈ విశ్వవిద్యాలయానికే కాకుండా యావత్ ప్రపంచానికే మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయి. ఈ పవిత్ర మట్టిలోనే ఆధ్యాత్మికత, నిరాడంబరత, త్యాగం వంటి గుణాలు నిండి ఉన్నాయి" అని వివరించారు. ఈ విశ్వవిద్యాలయం బాబా దార్శనికతకు నిలువుటద్దమని, ఇదొక ఆధునిక గురుకులమని కొనియాడారు. ఇక్కడి విద్యార్థులు కేవలం అర్హతలతో కాకుండా ఉన్నతమైన వ్యక్తిత్వంతో పట్టభద్రులు అవుతున్నారని, కేవలం నైపుణ్యంతో కాకుండా ఒక ప్రయోజనంతో పనిచేసే వృత్తి నిపుణులుగా ఎదుగుతున్నారని ప్రశంసించారు.

*** వికసిత్ భారత్‌కు సత్యసాయి వర్సిటీ వంటి సంస్థలు అవసరం**

భారతదేశం నేడు కీలకమైన మార్పు దిశగా అడుగులు వేస్తోందని, 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు కేవలం మేధావులు సరిపోరని, స్థిరమైన, బలమైన, సేవాభావం కలిగిన వారిని తీర్చిదిద్దే విద్యాసంస్థలు అవసరమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. శ్రీ సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ అలాంటి సంస్థలలో అగ్రగామిగా ఉందని పేర్కొన్నారు. విలువలతో కూడిన విద్య, బహుళ రంగాలపై అవగాహన, సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం, సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు, క్రమశిక్షణతో కూడిన క్యాంపస్ జీవితం ఈ సంస్థ ప్రత్యేకతలని అన్నారు. జాతీయ విద్యా విధానం 2020కి ఈ సంస్థ పూర్తిగా అనుగుణంగా నడుస్తోందని, ఇది కేవలం విద్యా సంస్థ మాత్రమే కాదని, దేశానికి ఒక నైతిక ప్రమాణమని కొనియాడారు.

**యువత రాజకీయాల్లోకి రావాలి**

ఈ సందర్భంగా పట్టభద్రులకు మంత్రి లోకేశ్ ప్రత్యేక సందేశం ఇచ్చారు. "మీరు కేవలం డిగ్రీతో ప్రపంచంలోకి అడుగుపెట్టడం లేదు. బాబా ప్రేమ, దైవానుగ్రహం, రాయలసీమ నిజాయతీ, మీ గురువుల నమ్మకం, భారతదేశ ఆకాంక్షలను మీ భుజాలపై మోసుకెళ్తున్నారు. మీరు ఎక్కడికి వెళ్లినా బాబా ప్రవచించిన 'లవ్ ఆల్, సర్వ్ ఆల్', 'హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్' అనే సూక్తులను జీవితంలో భాగం చేసుకోవాలి. మీరు ఎప్పటికీ ఈ పవిత్ర విశ్వవిద్యాలయానికి రాయబారులుగా నిలవాలి" అని పిలుపునిచ్చారు. యువత రాజకీయాల్లోకి వచ్చి బలమైన భారతదేశాన్ని నిర్మించాలని ఆయన కోరారు. అంతకుముందు, స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు ప్రశాంతి నిలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సాయి కుల్వంత్ మందిరంలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన వివిధ కోర్సుల్లో టాపర్లుగా నిలిచిన గ్రాడ్యుయేట్లకు బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఛాన్సలర్ కె. చక్రవర్తి, వైస్ ఛాన్సలర్ బి. రాఘవేంద్ర ప్రసాద్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అరటి, పత్తి, మొక్కజొన్న పంటలపై
# సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

రాష్ట్రంలో అరటి, పత్తి, మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. ధరల పతనం, కొనుగోళ్లలో జాప్యం వంటి అంశాలపై ఆయన అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించి, రైతులను ఆదుకునేందుకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రాయలసీమ అరటి రైతులు, రాష్ట్రవ్యాప్తంగా పత్తి, మొక్కజొన్న రైతులు నష్టపోకుండా తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

**రైళ్లలో ముంబైకి రాయలసీమ అరటి**

రాయలసీమలో సుమారు 40 వేల హెక్టార్లలో పండుతున్న అరటికి సరైన ధర లభించకపోవడంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. డిసెంబరు మొదటి వారం నుంచి ధరలు పెరిగే అవకాశం ఉందని అధికారులు చెప్పగా, అప్పటివరకు రైతులను నష్టపోనివ్వకూడదని సీఎం స్పష్టం చేశారు. రాయలసీమ అరటిని ముంబై, కలకత్తా వంటి ప్రధాన మార్కెట్లకు రైల్వే వ్యాగన్ల ద్వారా తరలించేందుకు తక్షణమే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందుకు ఓ ఏజెన్సీ ముందుకు వచ్చిందని అధికారులు తెలపగా, రవాణాకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అరటి ధరలు, కొనుగోళ్లపై వ్యాపారులతో ప్రతిరోజూ సమావేశాలు నిర్వహించి, మార్కెట్‌ను నిరంతరం పర్యవేక్షించాలని ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

*** మొక్కజొన్న, పత్తి రైతులను ఆదుకునేందుకు చర్యలు**

మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవాల్సిన దుస్థితి నుంచి మొక్కజొన్న రైతులను గట్టెక్కించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. ధరల వ్యత్యాసాన్ని ధరల స్థిరీకరణ నిధి ద్వారా చెల్లించే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు.

# జీ20 వేదికగా ప్రధాని మోదీ 4 కీలక ప్రతిపాదనలు

దక్షిణాఫ్రికాలోని జొహాన్నెస్‌బర్గ్‌లో శనివారం ప్రారంభమైన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించారు. ప్రారంభ సెషన్‌లో ప్రసంగించిన ఆయన.. ప్రపంచ అభివృద్ధి ప్రమాణాలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. సమ్మిళిత, సుస్థిర వృద్ధి లక్ష్యంగా పలు కీలకమైన, వినూత్నమైన నాలుగు కార్యక్రమాలను ప్రతిపాదించారు. ఆఫ్రికా ఖండం తొలిసారిగా జీ20 సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న తరుణంలో, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇవ్వడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు. 'సమ్మిళిత, సుస్థిర ఆర్థిక వృద్ధి' అనే అంశంపై జరిగిన ఈ సెషన్‌లో మోదీ మాట్లాడుతూ, భారతదేశపు ప్రాచీన నాగరికతా విలువలు, ముఖ్యంగా ఏకాత్మ మానవతావాదం ప్రపంచానికి ఒక మార్గాన్ని చూపగలవని అన్నారు. అనంతరం తన ప్రసంగంలోని ముఖ్యాంశాలను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.

**నాలుగు ప్రతిపాదనలు ఇవే...!**

ప్రపంచ అభివృద్ధికి సంబంధించి నాలుగు వినూత్నమైన ప్రతిపాదనలను ఆయన ప్రపంచ దేశాల ముందు ఉంచారు. ప్రపంచ అభివృద్ధి పారామీటర్లను పునఃసమీక్షించి, సమ్మిళిత, సుస్థిర వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఇదేనని మోదీ పిలుపునిచ్చారు. మొదటి ప్రతిపాదనగా, జీ20 ఆధ్వర్యంలో 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ'ని ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. పర్యావరణ అనుకూల, సాంస్కృతిక జీవన విధానాలను పరిరక్షించే సాంప్రదాయ విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని వివరించారు. దీనికి భారతీయ విజ్ఞాన వ్యవస్థ ప్రాతిపదికగా నిలుస్తుందని తెలిపారు. రెండో కీలక ప్రతిపాదనగా, ఆఫ్రికా అభివృద్ధికి 'జీ20 ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇనిషియేటివ్'ను ప్రధాని ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా రాబోయే దశాబ్దంలో ఆఫ్రికాలో 10 లక్షల మంది సర్టిఫైడ్ శిక్షకులను తయారు చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రపంచ పురోగతికి ఆఫ్రికా అభివృద్ధి చాలా కీలకమని ఆయన స్పష్టం చేశారు. అలాగే, డ్రగ్స్-టెర్రర్ సంబంధాలను ఎదుర్కోవడంపై మరో ముఖ్యమైన ప్రతిపాదన చేశారు. ఫెంటానిల్ వంటి ప్రమాదకరమైన సింథటిక్ డ్రగ్స్ వ్యాప్తిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, ఉగ్రవాదానికి నిధులు అందకుండా చేయడానికి జీ20 దేశాలన్నీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. చివరగా, 'జీ20 గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్'ను ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వేగంగా స్పందించేందుకు జీ20 దేశాల వైద్య నిపుణులతో ఈ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో
# అంతటి చైతన్యవంతులు: రేవంత్ రెడ్డి

తెలంగాణ ప్రజలు చూడటానికి ఎంత అమాయకంగా కనిపిస్తారో, అంతటి చైతన్యవంతులని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన ప్రముఖ రచయిత అందెశ్రీ సంతాప సభలో ఆయన ప్రసంగిస్తూ, తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. వారిచ్చిన స్ఫూర్తితోనే తెలంగాణ కల సాకారమైందని ఆయన అన్నారు. అందెశ్రీ ఎన్నడూ బడికి వెళ్ళకపోయినా 'జయజయహే తెలంగాణ' వంటి అద్భుతమైన గేయాన్ని రచించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో అందెశ్రీ పాట లేని సభ ఒక్కటి కూడా జరగలేదని ఆయన అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిని విస్మరించే ప్రయత్నం జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కవి రాసే పెన్నులపై మన్ను కప్పితే, అవి గన్నులై మొలకెత్తుతాయని, మీ గడీలను కూల్చివేస్తాయని ఆయన హెచ్చరించారు. తెలంగాణ గడ్డపై ప్రజలు అహంకారాన్ని, ఆధిపత్యాన్ని ఏ పరిస్థితుల్లోనూ సహించరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎన్ని వజ్రాలున్నా కోహినూర్ వజ్రం ప్రత్యేకమైన విధంగానే, కవులు ఎంతమంది ఉన్నా అందెశ్రీ ప్రత్యేకమని రేవంత్ రెడ్డి అన్నారు.

## మిస్ యూనివర్స్ 2025పై వివాదం...
# విజేతను ముందే ఫిక్స్ చేశారన్న జడ్జి!

మిస్ యూనివర్స్ 2025 పోటీలు తీవ్ర వివాదంలో చిక్కుకున్నాయి. మెక్సికోకు చెందిన ఫాతిమా బోష్ విజేతగా నిలిచిన కొద్ది గంటల్లోనే, పోటీల న్యాయనిర్ణేతల్లో ఒకరైన ఒమర్ హర్ఫౌచ్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ పోటీల్లో రిగ్గింగ్ జరిగిందని, విజేతను ముందుగానే నిర్ణయించారని ఆయన ఆరోపించారు. మిస్ యూనివర్స్ యజమాని రౌల్ రోచాకు, విజేత ఫాతిమా తండ్రికి మధ్య ఉన్న వ్యాపార ఒప్పందాల కారణంగానే ఆమెను గెలిపించారని బాంబు పేల్చారు. "మిస్ మెక్సికో ఒక ఫేక్ విన్నర్" అంటూ ఒమర్ హర్ఫౌచ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. పోటీల ఫైనల్‌కు 24 గంటల ముందే తాను ఈ విషయాన్ని ఓ అమెరికన్ ఛానెల్‌కు వెల్లడించానని తెలిపారు. దుబాయ్‌లో జరిగిన సమావేశంలో రౌల్ రోచా, ఆయన కుమారుడు తనను కలిసి, వ్యాపార ప్రయోజనాల కోసం ఫాతిమాకే ఓటు వేయాలని ఒత్తిడి చేశారని ఒమర్ ఆరోపించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను 2026 మే నెలలో HBO డాక్యుమెంటరీలో బయటపెడతానని ఆయన పేర్కొన్నారు. ఆరోపణలపై మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ (MUO) అధ్యక్షుడు రౌల్ రోచా స్పందించారు. ఒమర్‌ను తాము న్యాయనిర్ణేతల ప్యానెల్ నుంచి తొలగించామని, ఆయన రాజీనామా చేయలేదని స్పష్టం చేశారు. ఒమర్ ఆరోపణలు సంస్థ చేపట్టిన 'బియాండ్ ది క్రౌన్' అనే ఛారిటీ కార్యక్రమానికి నష్టం కలిగిస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. మరోవైపు, రోచాతో అవమానకరంగా సంభాషణ జరగడం వల్లే తాను రాజీనామా చేశానని ఒమర్ తెలిపారు. అంతేకాకుండా, ప్రిలిమినరీ రౌండ్లకు ముందే ఒక రహస్య కమిటీ టాప్ 30 ఫైనలిస్టులను ఎంపిక చేసిందని ఆయన ఆరోపించారు. మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ఎలాంటి రహస్య కమిటీ లేదని, ఎంపిక ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతుందని తెలిపింది. ఒమర్ హర్ఫౌచ్‌ను తమ బ్రాండ్‌తో సంబంధం లేకుండా నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలతో మిస్ యూనివర్స్ పోటీల ప్రతిష్ఠపై నీలినీడలు కమ్ముకున్నాయి.

## ట్రంప్‌ను కలిసిన న్యూయార్క్ మేయర్ మమ్దానీ... శశిథరూర్ ఆసక్తికర పోస్టు

"ప్రజాస్వామ్యం అంటే ఇలాగే ఉండాలి. ఎన్నికల సమయంలో మీ సిద్ధాంతం, భావజాలం కోసం ఎంతవరకైనా పోరాడవచ్చు. కానీ ప్రజల తీర్పు వెలువడిన తర్వాత దేశ ప్రయోజనాల దృష్ట్యా అధికార, ప్రతిపక్షాలు పరస్పరం సహకరించుకోవాలి" అని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో న్యూయార్క్ మేయర్ జొహ్రాన్ మమ్దానీ ఇటీవల సమావేశమయ్యారు. ఎన్నికల సమయంలో వీరిద్దరు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకున్నారు. ఆ తర్వాత వీరు సామరస్యంగా కలవడం విశేషం. వీరి మధ్య జరిగిన స్నేహపూర్వక సమావేశంపై శశిథరూర్ స్పందించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక పోస్టు చేశారు. ప్రజాస్వామ్యం ఈ విధంగానే పని చేయాలని, ఇలాంటి స్ఫూర్తిని భారతదేశంలో కూడా చూడాలని ఆకాంక్షించారు. ఈ విషయంలో తనవంతు కృషి చేయడానికి ప్రయత్నిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఇటీవల శశిథరూర్ కేంద్ర ప్రభుత్వానికి, నరేంద్ర మోదీకి అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. మోదీని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా ఉన్నాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆయన పట్ల తీవ్ర అసంతృప్తితో ఉంది. శశిథరూర్‌కు బీజేపీ భావజాలం నచ్చితే ఇంకా కాంగ్రెస్ పార్టీలో ఎందుకు కొనసాగుతున్నారని కొందరు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల తర్వాత అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి పనిచేయాలని శశిథరూర్ అభిప్రాయపడ్డారు.

# అమ్మనాన్న అనాధాశ్రమంలో అన్నదానం



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 14వ వార్డు మాజీ కౌన్సిలర్ సందగళ్ళ విజయసతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఇంచార్జ్ పబ్బు అరుణ రాజు గౌడ్ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ లోని అమ్మానాన్న అనాధాశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ యువ నాయకులు పబ్బు రాజు గౌడ్ రాజు గౌడ్ అరుణ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వారిపై ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేన రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, కాంగ్రెస్ నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కామిశెట్టి భాస్కర్, పాశం సంజయ్ బాబు, దాచపెల్లి ప్రకాష్, మొగుదాల రమేష్ గౌడ్, బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, మాదగోని శేఖర్ గౌడ్, సుర్వి మహేష్ గౌడ్, పబ్బు శ్రీకాంత్, మలిగే మల్లేష్, సందగళ్ళ కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి మార్కులు సాధించి.. తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలి...

**- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ రామ్**




అందోలు, ప్రజాస్ఫూర్తి: రాబోయే ఇంటర్ వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించి కళాశాలతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ రామ్ అన్నారు. శనివారం జోగిపేటలోని ఎస్ఆర్ఎం జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ విద్యార్థులు ఫిబ్రవరి, మార్చి నెలల్లో నిర్వహించే పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలో విద్యార్థులకు తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరం ప్రాక్టికల్ ఎగ్జామ్స్ అన్నీ కూడా సిసి కెమెరా పర్యవేక్షణలో జరుగుతాయన్నారు. కావున విద్యార్థులు అందరూ కూడా ఉపాధ్యాయుల సూచనల మేరకు ఓ ప్రణాళికతో పరీక్షలకు సన్నద్ధమై ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ రామ్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, కరస్పాండెంట్ చంద్రశేఖర్, తో అటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ రెహమాన్

*** రికార్డుల పరిశీలన.. సిబ్బందికి కీలక సూచనలు**




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:డీఎస్పీ ఎం.డి. రెహమాన్ శనివారం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేశారు. స్టేషన్‌లోని పోలీస్ రికార్డులను సమగ్రంగా పరిశీలించి, నిర్వహణపై సిబ్బందితో చర్చించారు. ఈ సందర్భంగా సీఐ డి.ప్రతాప్, ఎస్సైలు కిషోర్, మనీషా, సూర్యనారాయణ తదితరులకు ముఖ్యమైన సూచనలు చేశారు. విధుల్లో ప్రత్యుత్తర సామర్థ్యం పెంచుకోవాలని, ప్రజలతో మరింత మమేకంగా పనిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉండాలని సూచించారు. చట్టం, వ్యవస్థ పర్యవేక్షణలో ఏ చిన్న లోపాలూ ఉండకూడదని సిబ్బందిని ఆదేశించారు. డీఎస్పీ పర్యటన సందర్భంగా స్టేషన్ పరిసరాలు, సిబ్బందుల హాజరు, పెండింగ్ కేసులపై వివరాలు కూడా సమీక్షించారు.

# సబ్బండ వర్గాల అభివృద్ధి.. కాంగ్రెస్ తోనే సాధ్యం

**- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో మసీదు గూడెంలో సిసి రోడ్లు ప్రారంభం**

**- చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: సబ్బండ వర్గాల సర్వతో ముఖాభివృద్ధి.. కాంగ్రెస్ ప్రజా పాలనతోనే సాధ్యమవుతుందని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మండలం మసీదు గూడెం గ్రామంలో హెచ్ఎండిఏ నిధులతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డిలు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం సొంతమన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే సాధ్యమైందన్నారు. ప్రతి ఇంటికి లాభం చేకూర్చే విధంగా మహిళలకు ఉచిత బస్సు, నూతన రేషన్ కార్డులు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, గృహాలలో 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందించి నిరుపేదలకు సంక్షేమ ఫలాలను అందించడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని ప్రభుత్వం నిరూపించుకుందన్నారు. అనంతరం గ్రామస్తులు చైర్మన్, కాంగ్రెస్ నాయకులను శాలువాతో ఘనంగా సత్కరించారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డిలకు గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాటేపల్లి నవీన్ గౌడ్, సప్పిడి సంజీవ రెడ్డి, పబ్బు శ్రీకాంత్ గౌడ్, బోయ వెంకట్, మాజీ ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ వాకిటి భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సూరి భూపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పల్సం సాయి గౌడ్, నాయకులు దేవరపల్లి నర్సిరెడ్డి, దొంతరబోయిన నరేందర్, పల్సం గణేష్, ఆకిటి శివారెడ్డి, దొంతరబోయిన శ్రీరాములు, పల్సం నవీన్ గౌడ్, వాకిటి కమలాకర్ రెడ్డి, వరగంటి బన్నీ గౌడ్, మేకల మల్లారెడ్డి, తోట ఎల్లయ్య, అంకూరు శ్రీను, సూరి వెంకటరెడ్డి, పల్సం బన్ని, డి సాయి తదితరులు పాల్గొన్నారు.




## సామాజిక సేవా కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుంది

*** లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ (నార్త్) అధ్యక్షులు బిర్రు అంజనేయులు**

జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : సామాజిక సేవా కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ (నార్త్) అధ్యక్షులు, ట్రస్మా మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు ఆంజనేయులు తెలిపారు.శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి సంజయ్ పురి కాలనీ లోని వైష్ణవి టెక్నో స్కూల్ క్యాంపస్ హాల్ లో లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ (నార్త్) ఆధ్వర్యంలో మల్లారెడ్డి ఆసుపత్రి (సూరారం) నేతృత్వంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జోనల్ సభ్యులు పాషా, పాఠశాల చైర్మన్,లయన్ చేప్యాల నరసింహులు గౌడ్,పలువురు లయన్స్ క్లబ్ ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. అనుభవజ్ఞులైన వైద్య నిపుణులచే సాధారణ గుండె,కంటి,దంత,మహిళలకు గైనిక్ తదితర విభాగాలలో వైద్య పరీక్షలు చేశారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో పాటు,వారి తల్లిదండ్రులకు సుమారు 500 మందికి పైగా వివిధ పరీక్షల నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ వైష్ణవి పాఠశాల యాజమాన్యం ముందుకు వచ్చి వైద్య శిబిరాన్ని పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలతో పాటు,పేద విద్యార్థులకు ఆర్థిక చేయూతనిస్తూ,ఆస్పత్రుల వద్ద నిరంతరాయంగా అల్పాహారం ఏర్పాటు లాంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి విద్యా సంస్థల డైరెక్టర్ గడ్డమీది బాలరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ శిల్ప, సాయిబాబా, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి దేవాలయంలో పబ్బు రాజు గౌడ్ దంపతుల పేరిట ప్రత్యేక పూజలు

**- అయ్యప్ప మాలదారులకు అన్న ప్రసాద వితరణ**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు అరుణ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ లోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ శ్రీ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, పాలకవర్గం కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నలరవి గౌడ్ తూర్పాటి నర్సింహాలు అయ్యప్ప మాలదారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురుస్వామి మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజుగౌడ్ అరుణ దంపతుల పేరు మీద అన్న ప్రసాద వితరణ అయ్యప్ప మాలాధారణ వేసుకున్న భక్తులకు చేయడం మాకు సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో పబ్బు రాజు గౌడ్ ప్రభుత్వ పరంగా ఉన్నత పదవులు అధిరోహించాలని, అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉండాలని స్వామి వారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయ కమిటీ అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహా గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్, రాచకొండ భార్గవ్, ఊడుగు శ్రీనువాస్ గౌడ్, బొడిగె బాలకృష్ణగౌడ్, కంచరకుంట్ల రాంరెడ్డి, సుర్వి మహేష్ గౌడ్, గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, కంచరకుంట్ల వెంకటరెడ్డి, సుక్క సుదర్శన్, ఉస్కాగుల నాగరాజు గౌడ్, కుంటల శశికాంత్, పాశం కృష్ణ, బోరెం శ్రవణ్ కుమార్ రెడ్డి, పెంబర్ల గణేష్, పస్తం గంగారాములు, చెరుకు లింగస్వామి, బుర్ర శివ గౌడ్, ముదిగొండ మహేష్, దేప శ్యాంసుందర్, తొర్పునూరి లింగస్వామి, శివగోని వెంకటేష్ గౌడ్, పబ్బతి వెంకటేష్, బక్క సాయి తదితరులు పాల్గన్నారు

## ఘనంగా పబ్బు రాజు గౌడ్ అరుణ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్ అరుణ దంపతుల 28వ వివాహ వార్షికోత్సవ వేడుకలు చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ చౌటుప్పల్ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో పబ్బు రాజు గౌడ్ అరుణ దంపతుల పేరు మీద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహ గౌడ్, నాయకులు మొగుదాల రమేష్ గౌడ్, పాశం సంజయ్ బాబు, కొయ్యడ సైదులు గౌడ్, కరీం, బొడిగె బాలకృష్ణ, కంచరకుంట్ల రాంరెడ్డి, మలిగె మల్లేష్, సందగళ్ళ సతీష్, ఊడుగు రమేష్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, పస్తం గంగరాములు, దేప రాజు, పబ్బు శ్రీకాంత్, బొంగు శ్రీను, ఊదరి నరసింహ, వర్కాల కుమార్, ఎండి ఎజాస్, చింతకింది గణేష్, నల్ల బాలరాజు, పాలకూర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ ఎస్పీగా స్నేహ మెహ్రా బాధ్యతల స్వీకరణ

**: మహిళల భద్రత, టెక్నాలజీపై ప్రత్యేక దృష్టి**




వికారాబాద్, (ప్రజాస్ఫూర్తి):వికారాబాద్ జిల్లా నూతన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా ఐపీఎస్ అధికారిణి స్నేహ మెహ్రా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే తన ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు.జిల్లాలో ప్రస్తుతం ఉన్న క్రైమ్ ప్యాట్రన్ (నేరాల సరళి), శాంతిభద్రతల సమస్యలు, గత చరిత్రను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తానని ఎస్పీ తెలిపారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని పరిశీలించి, పోలీసింగ్ వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.జిల్లాలో మహిళలకు సంబంధించిన నేరాలు, దొంగతనాలు పెరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, వీటిని అరికట్టడంపై ప్రధానంగా దృష్టి సారిస్తానని స్నేహ మెహ్రా తెలిపారు. సమస్యలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.హైదరాబాద్ నగరంలో పోలీసు విభాగం వినియోగిస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీని వికారాబాద్ జిల్లాలోనూ ప్రవేశపెట్టే అవకాశాలను పరిశీలిస్తామన్నారు. సైబర్ క్రైమ్స్ కట్టడికి, పోలీస్ స్టేషన్ల వారీగా ఉన్న నిర్దిష్ట సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రణాళికలు రచిస్తామని పేర్కొన్నారు.జిల్లాలో ప్రజలు ప్రశాంతంగా, భయరహితంగా జీవించేలా భద్రతా చర్యలు చేపడతామని ఎస్పీ హామీ ఇచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు, మీడియా తమకు పూర్తి సహకారం అందించాలని ఆమె కోరారు.

# బీసీలందరూ ఒక్కటై రిజర్వేషన్ల సాధనకు మరోసారి ఉద్యమించాలి

* **విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రిజర్వేషన్లతోనే సాధ్యం**
* **బిసి జెఎసి ముస్తాబాద్ మండల కన్వీనర్ తోట ధర్మేందర్**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరిగి 23శాతమే రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో విడుదలయ్యిందని, ఈ తరుణంలో బీసీలందరూ ఏకమై 42 శాతం రిజర్వేషన్ల సాధనకు మరోసారి ఉద్యమించాలని బిసి జెఎసి ముస్తాబాద్ మండల కన్వీనర్ తోట ధర్మేందర్ పిలుపునిచ్చారు. 2011



జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు పేర్కొంటుండగా, ఆ సంవత్సరం వరకు ఉన్న బీసీ జనాభాను దృష్టిలో పెట్టుకొని అయినా 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే బీసీ ఉద్యమం తెలంగాణ అంతటా లేకపోవడంతో ప్రభుత్వం కూడా బీసీల రిజర్వేషన్లకు అంతటా స్పందించనట్లు తెలుస్తోందని ఆరోపించారు. రిజర్వేషన్ల సాధనకు బీసీ కులాలు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్యాచరణను రూపొందించాల్సి అవసరముందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే వారు హామీ ఇచ్చిన ప్రకారం 42 శాతాన్ని అమలు చేయాలని బీసీ జేఏసీ పక్షాన డిమాండ్ చేశారు. మనమెంతో మనకు అంత అనే నినాదంతో బీసీ సామాజిక వర్గాలు ఒక్క తాటిపైకి రావాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనే బీసీలకు ఇలాంటి పరిస్థితి ఉంటే ఇక చట్టసభల్లో బీసీలు కనబడే పరిస్థితి ఉండదని, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రిజర్వేషన్లతోనే సాధ్యమవుతాయని, క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామాన బీసీ విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, మహిళలను ఐక్యం చేసి రిజర్వేషన్ల సాధనకు ఉద్యమించాలని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చినప్పుడు బీసీ సంఘాలు అనుకున్న స్థాయిలో రిజర్వేషన్లు సాధించుకుంటారని, బేషాజాలకు పోకుండా బీసీ నాయకులందరూ ఒక్కటై ఐక్యంగా బీసీ రిజర్వేషన్ల సాధనకు నడవాలన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

* **మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి**



జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : ప్రజా సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అన్నారు. శనివారం సుభాష్ నగర్ డివిజన్లోని శ్రీరామ లేఔట్ పెద్దమ్మ గుడి దగ్గర , కృష్ణారావు లేఔట్, ఇబ్రహీం లేఔట్ల పోచమ్మ దేవాలయం ఏరియాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, మంచి నీటి సమస్యలపై స్థానికుల వినతి మేరకు స్థానికులతో కలిసి పాదయాత్ర గా గల్లి గల్లి తిరుగుతూ అన్ని సమస్యలను తెలుసుకొని అక్కడినుంచే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కారం చేయవలసిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, డివిజన్ జనరల్ సెక్రెటరీ శివాజీ, స్థానిక మహిళలు, రాజేష్, భద్రయ్య, దుర్గారావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేయడం అభినందనీయం

* **బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**



జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : పాఠశాల యాజమాన్యం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. చింతల్ డివిజన్ ఐడిపిఎల్ చౌరస్తాలోని నవజ్యోతి హై స్కూల్ నందు పూర్వ విద్యార్థుల (1985 2015) సమ్మేళనంలో భాగంగా నిర్వహించిన ఆలుమ్ని నీట్ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో, పూర్వ విద్యార్థులు పాఠశాలల ఉపాధ్యాయులు, వారికి ఉన్న అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు వారి, వారి రంగాలలో గల విషయ పరిజ్ఞానాన్ని మార్పిడి ద్వారా ఇతరులతో పంచుకొని అభివృద్ధి చెందినపుడే చదువు చెప్పిన పాఠశాలకు, పుట్టిన ఊరికి మంచి పేరు గండించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఇందిరా మలిరెడ్డి, పాఠశాల వ్యవస్థాపకులు రవీందర్ రెడ్డి బొమ్మారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఆదిత్య కృష్ణారెడ్డి మలిరెడ్డి, ప్రిన్సిపాల్ రూపాంజలి బొమ్మ రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ రామిరెడ్డి, శ్రేయోభిలాషి శాస్త్రి, డివిజన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, నాయకులు జల్దా లక్ష్మీనాథ్, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, బంటి, బాలు నేత, ఇర్ఫాన్, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదల పాలిటా వరం

* **సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలతా సురేష్ రెడ్డి**



కుత్బుల్లాపూర్,(ప్రజాస్ఫూర్తి) : సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదల పాలిటా వరమని సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలతా సురేష్ రెడ్డి అన్నారు. శనివారం సుభాష్ నగర్ డివిజన్ కు చెందిన సత్యవతి రౌత్ (18) అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.1 లక్ష 50 వేల ను మంజూరు చేయించగా చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేటర్ జి.హేమలత సురేష్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులు సత్యవతి రౌత్ కు ఎల్వోసీ చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, దుర్గారావు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలందరూ ఒక్కటై రిజర్వేషన్ల సాధనకు మరోసారి ఉద్యమించాలి

* **విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రిజర్వేషన్లతోనే సాధ్యం**
* **బిసి జెఎసి ముస్తాబాద్ మండల కన్వీనర్ తోట ధర్మేందర్**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరిగి 23శాతమే రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో విడుదలయ్యిందని, ఈ తరుణంలో బీసీలందరూ ఏకమై 42 శాతం రిజర్వేషన్ల సాధనకు మరోసారి ఉద్యమించాలని బిసి జెఎసి ముస్తాబాద్ మండల కన్వీనర్ తోట ధర్మేందర్ పిలుపునిచ్చారు. 2011 జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు పేర్కొంటుండగా, ఆ సంవత్సరం వరకు ఉన్న బీసీ జనాభాను దృష్టిలో పెట్టుకొని అయినా 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే బీసీ ఉద్యమం తెలంగాణ అంతటా లేకపోవడంతో ప్రభుత్వం కూడా బీసీల రిజర్వేషన్లకు అంతటా స్పందించనట్లు తెలుస్తోందని ఆరోపించారు. రిజర్వేషన్ల సాధనకు బీసీ కులాలు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్యాచరణను రూపొందించాల్సి అవసరముందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే వారు హామీ ఇచ్చిన ప్రకారం 42 శాతాన్ని అమలు చేయాలని బీసీ జేఏసీ పక్షాన డిమాండ్ చేశారు. మనమెంతో మనకు అంత అనే నినాదంతో బీసీ సామాజిక వర్గాలు ఒక్క తాటిపైకి రావాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనే బీసీలకు ఇలాంటి పరిస్థితి ఉంటే ఇక చట్టసభల్లో బీసీలు కనబడే పరిస్థితి ఉండదని, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రిజర్వేషన్లతోనే సాధ్యమవుతాయని, క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామాన బీసీ విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, మహిళలను ఐక్యం చేసి రిజర్వేషన్ల సాధనకు ఉద్యమించాలని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చినప్పుడు బీసీ సంఘాలు అనుకున్న స్థాయిలో రిజర్వేషన్లు సాధించుకుంటారని, బేషాజాలకు పోకుండా బీసీ నాయకులందరూ ఒక్కటై ఐక్యంగా బీసీ రిజర్వేషన్ల సాధనకు నడవాలన్నారు.

## కాసాల గ్రామ విఓఏ ను విడుదల చేయాలి

- **విఓఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేష్...**
- **డిఆర్డిఓ ను కలిసి వినతిపత్రం అందజేసిన విఓఏ ఉద్యోగుల సంఘం నాయకులు...**



అందోలు, ప్రజాస్ఫూర్తి: హత్నూర మండలం కాసాల గ్రామ విఓఏను వెంటనే విడుదల చేయాలని ఐకెపి వివోఏల ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగేష్, ఆంజనేయులు అన్నారు. శనివారం వివోఏ ఉద్యోగుల సంఘం నాయకులు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు తో కలిసి డిఆర్డిఓ సూర్యరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న ఎం. మంజుల ను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.గ్రామంలో బిస్మిల్లా ఎస్ హెచ్ జి లో పది మంది మహిళ సభ్యులకు రూ. 20 లక్షల బ్యాంకు లింకేజ్ ద్వారా ఋణం రావడం జరిగిందన్నారు. అయితే అదే గ్రూపులో సభ్యురాలుగా ఉన్న అయేషా ఆ సంఘం బుక్ కీపర్ గా పనిచేస్తుంది. సంఘం సభ్యులు గత 14 నెలలుగా లోన్ కట్టడానికి ఇచ్చిన డబ్బులను బుక్ కీపర్ గా ఉన్న అయేషా బ్యాంకులో సక్రమంగా లోన్ చెల్లించలేదు. దీనిపై బ్యాంకు మేనేజర్ లోన్ డబ్బులు ఎందుకు చెల్లించడం లేదని సంఘ సభ్యులను అడుగగా, సంఘ సభ్యులందరూ బుక్ కీపర్ అయేషా ను నిలదీశారు. వెంటనే వివోఏ మంజులకు విషయాన్ని వివరించగా డబ్బులు తప్పనిసరిగా చెల్లించాలని అయేషాకు చెప్పడంతో అదే రోజు రాత్రి బుక్ కీపర్ గా ఉన్న అయేషా గడ్డి మందు సేవించింది. దీంతో వెంటనే కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందించారు. 10 రోజుల పాటు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. దీంతో ఆయేషా బంధువులు మంజుల తో పాటు ఐదుగురు గ్రూపు సభ్యులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో వారిపై కేసు నమోదు చేసి కంది జైలుకు తరలించినట్లు తెలిపారు. వాడుకున్న డబ్బులను కట్టమన్నందుకు వివోఏ మంజులపై నేరాన్ని మోపి అరెస్టు చేయడం సరికాదన్నారు. ఎలాంటి తప్పు చేయని వివోఏ మంజుల కేసును ఉపసంహరించుకొనేల చేసి ఎటువంటి కేసు లేకుండా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలను చూసి జిల్లాలో వివోఏలు పనిచేయడంతోపాటు రుణాల రికవరి చేయాడానికి భయభ్రాంతులకు లోన్ అవుతున్నారన్నారు భయభ్రాంతులకు లోనవ్వుతున్నారని , అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కంది జైలు కు వెళ్లి మంజుల ను పరామర్శించారు. కార్యక్రమంలో హత్నూర మండల అధ్యక్షుడు కిష్టయ్య, విఓఏలు పాల్గొన్నారు.



## అయ్యప్ప మాలదారులకు నిత్య అన్న ప్రసాద వితరణ

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్న ప్రసాద వితరణ 13వ రోజు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ అరుణ దంపతుల 28వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం అయ్యప్ప సన్నిధానంలో అయ్యప్ప స్వామి మలాదారులకు బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్ దంపతులు శనివారం నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్య అన్న ప్రసాద దాతలు మాట్లాడుతూ అయ్యప్ప మాలదారులకు ప్రసాద వితరణ నిర్వహించడం తమ పూర్వ జన్మ సుకృతమని, తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అన్న ప్రసాద దాతల కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని, అయురూ ఆరోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు, శివదీక్ష మాలదారులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణ నిర్వాహకులు తొర్పునూరి నర్సింహా గౌడ్, సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్, కళ్ళెం నాగరాజు గౌడ్, వరగంటి వెంకటేష్‌గౌడ్, స్వాములు పోల్దాస్ రాజు, చెరుకు రాము గౌడ్, దాసరి మురళిస్వామి, చెవగోని గణేష్ గౌడ్, మార్గం శేఖర్ యాదవ్, బందారపు శివగౌడ్, అందోజు సన్నిధ్ చారి, బొడిగె భాను గౌడ్, చెరుకు చైతన్య, చందు గౌడ్, తొర్పునూరి సాయి, తొర్పునూరి సాయిలుగౌడ్, శివ ప్రసాద్ గౌడ్, కళ్యాణ్ స్వామి, ఆలయ ప్రధాన అర్చకులు పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయానికి పుస్తక వితరణ



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా కేంద్ర గ్రంథాలయానికి సింగరేణి మాజీ డైరెక్టర్ డి .సత్యనారాయణ రావు వైద్య విద్య, ఇంజనీరింగ్ విద్యకు సంబంధించి రూ.5 వేల విలువగల పుస్తకాలు వితరణగా అందించారు. శనివారం జిల్లా గ్రంధాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో వీటిని గ్రంధాలయంలో ఇచ్చారు. ఈ సందర్భంగా సత్యనారాయణకు చైర్మన్ వీరబాబు గ్రంథాలయం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి మణి మృదుల, పాఠకులు పాల్గొన్నారు.

## ఎస్ జె టెన్నిస్ మెన్స్ డబుల్ విజేతలు శ్యాంసుందర్ అనిల్ రెడ్డి



మేడిపల్లి , (ప్రజాస్ఫూర్తి) : పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోగల ఎస్ జె టెన్నిస్ అకాడమీ లో నిర్వాహకుల కొప్పుల సందీప్ రెడ్డి జగన్నాథం ఆధ్వర్యంలో శనివారం డబుల్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో 16 మంది క్రీడాకారులు పాల్గొనగా మొదటి విజేతలుగా ఆడెపు శ్యాంసుందర్ నాగిరెడ్డి అనిల్ రెడ్డి రెండో విజేతలుగా రామ్ మనోజ్ చిర్ర శ్రీధర్ రెడ్డిలు నిలిచారు ఈ సందర్భంగా టెన్నిస్ అకాడమీ నిర్వాహకుడు సందీప్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం తోపాటు ఆరోగ్యవంతులుగా ఉండడానికి దోహదపడతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ క్రీడాకారులు ఎంవి అప్పలచార్యులు, రాజారత్నం, చంద్రకాంత్ రెడ్డి, వెంకన్న, హనుమంతరావు, మహేష్‌రెడ్డి, అభిషేక్, సాయి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని చంపిన కొడుకు అరెస్ట్

- **అరెస్ట్ వివరాలను వెల్లడిచిన సిరిసిల్ల రూరల్ సిఐ కె.మొగిలి**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: తండ్రిని చంపిన కొడుకు అరెస్ట్ చేసినట్లు సిరిసిల్ల రూరల్ సిఐ కె.మొగిలి, ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్.గణేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన పిట్టల దేవయ్య (60) అనే వ్యక్తి 11.08.2025న తన ఇంట్లో ఒంటిపై గాయాలతో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని మృతుని తమ్ముడు పిట్టల లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. దీంతో అనుమానాస్పద మరణంగా కేసు నమోదు చేసి, పోస్టమార్టమ్, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టు మేరకు ఆధారంగా విచారణ జరిపి దేవయ్యను తన కుమారుడు పిట్టల చందు చంపినట్లు నిర్ధారణ అవడంతో శనివారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపించామని తెలిపారు. దేవయ్య కూలీ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడని, 8 సంవత్సరాల క్రితం 2 ఎకరాల భూమి కొన్నాడని, 4 సంవత్సరాల క్రితం చందుకు బాగా లేకపోవడంతో అప్పులు బాగా అయ్యాయని, దేవయ్య వద్దంటున్న ఒక ఎకరం భూమి అమ్మామని, ఈ క్రమంలో గొడవ పడి గత కొంత కాలంగా ఆయన పాత ఇంట్లో ఒక్కడే ఉంటున్నాడని తెలిపారు. భూమి విషయంతో తరుచూ మద్యం సేవించి భూమయ్య ఆయన భార్యతో గొడవకు దిగుతూ తిడుతుండే వాడని, ఆగస్టు 10న కూడా మద్యం సేవించి వచ్చి తిడుతూ ఊళ్లో అందరి ముందు పరువు తీసేలా ప్రవర్తిస్తున్నాడని, దీంతో దేవయ్య నివాసముంటున్న ఇంట్లో అతన్ని చందు తీసుకెళ్లి ఊపిరాడకుండా చేసి హత్య చేశాడని తెలిపారు. అనంతరం సిరిసిల్లకు పారిపోయాడని, కేసు నమోదు చేసుకొని విచారణ అనంతరం చందును పట్టుకోగా నిజం ఒప్పుకున్నాడని, దీంతో అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

## 25 నుండి సెయింట్ మేరీస్ హై స్కూల్‌లో జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:జిల్లా స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్, అన్ని మేనేజ్‌మెంట్ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల సైన్స్ ఎగ్జిబిషన్ ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు కొత్తగూడెంలోని సెయింట్ మేరీస్ హై స్కూల్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి బి.నాగ లక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్నీ యాజమాన్య పాఠశాలల్లో 6 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొనడానికి అర్హులని పేర్కొన్నారు. 'అభివృద్ధి చెందిన, స్వయం సమృద్ధి భారతదేశం కొరకు శాస్త్ర సాంకేతిక రంగాలైన సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం' ప్రధాన అంశంతోపాటు సుస్థిర వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్స్ కు ప్రత్యామ్నాయాలు, హరిత శక్తి /పునరుత్పాదక శక్తి, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, వినోద భరితమైన గణిత నమూనాలు, ఆరోగ్యం- పరిశుభ్రత, నీటి సంరక్షణ - నిర్వహణ వంటి ఉప అంశాలలో జూనియర్, సీనియర్ స్థాయి నూతన ఆవిష్కరణలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో ఒక్కొక్క ఉప అంశంలో జూనియర్, సీనియర్, ఐటిడిఎ గిరిజన పాఠశాలకు ప్రత్యేకంగా ఎంపిక ఉంటుందని, తప్పనిసరి ప్రతి ఆశ్రమ పాఠశాలలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 25వ తేదీ లోగా అన్ని యాజమాన్య పాఠశాలలు ఉప అంశాలలో, టీచర్ ఎగ్జిబిట్, సెమినార్, ఇతర అంశాలలో రిజిస్ట్రేషన్ చేయించుకొని, వారి యొక్క ప్రాజెక్టును గదుల్లో భద్రపరచుకోవాలని సూచించారు. సైన్స్ ఎగ్జిబిషన్‌తోపాటు ఇన్‌స్పైర్ అవార్డ్స్ ఎగ్జిబిషన్ ఉంటుందని, ఈ ఎగ్జిబిషన్‌కు జిల్లా స్థాయిలో ఎంపిక కాబడిన 114 మంది విద్యార్థులు పాల్గొంటారని వివరించారు. ఎంపికైన విద్యార్థులకు స్వంత బ్యాంకు ఖాతాలలో ప్రదర్శన కోసం ఒక్కొక్కరికి రూ.10 వేలు జమ చేయడం జరిగిందని, సంబంధిత స్కూల్ హెడ్మాస్టర్, గైడ్ టీచర్ శ్రద్ధ వహించి ప్రతి విద్యార్థి జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ ప్రదర్శనలో పాల్గొనే విధంగా చూడాలన్నారు. ఇతర వివరాలకు, సందేహాలకు జిల్లా సైన్స్ అధికారి బి.సంపత్ కుమార్, సెల్ నెంబర్ 9010043945ను సంప్రదించాలని కోరారు.

# తెలంగాణ క్రీడాలో ప్రాంగణం పట్టపగలే మందుబాబులు

* ఓపెన్ జిమ్‌లో భయం భయంగా మహిళల వ్యాయామం
* స్థానికుల ఫిర్యాదుతో ఘటనాస్థలానికి పోలీసులు





ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరం ప్రాంతంలో ఉన్న తెలంగాణ క్రీడా ప్రాంగణం మళ్లీ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఒకప్పుడు అడవిని తలపించిన ఈ పార్కును శుభ్రం చేయాలని 'ప్రజా స్ఫూర్తి' దినపత్రికలో వరుస కథనాలు ప్రచురించగా, స్పందించిన మున్సిపల్ అధికారులు ఇటీవలే జేసీబీతో పిచ్చి మొక్కలను తొలగించారు. అయితే పిచ్చి మొక్కలు పోయి పార్కు శుభ్రంగా మారినా... మందుబాబుల ఆగడాలకు మాత్రం బ్రేక్ పడలేదు. శనివారం సాయంత్రం ఓపెన్ జిమ్, వాకింగ్ కోసం మహిళలు, స్థానికులు పార్కుకు రాగా, అక్కడ కొందరు యువకులు పట్టపగలే దర్జాగా మద్యం సేవిస్తున్నారు. వీరి వ్యవహారం చూసిన ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మందుబాబులకు ఇంకోసారి ఇలా చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అయితే ఇలాంటి ఘటనల వల్ల వాకింగ్, ఓపెన్ జిమ్‌లో వ్యాయామానికి వచ్చే మహిళలు, వృద్ధులు భయ భ్రాంతులకు గురవుతున్నారు. "పగలే ఇలా ఉంటే రాత్రి పరిస్థితి ఏంటో మీరే ఊహించండి" అంటూ స్థానికులు ఆగ్రహిస్తున్నారు. రామవరం ప్రధాన రహదారిలో మూడు వైన్ షాపులు, పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు ఉండడం వల్ల తెలంగాణ క్రీడా ప్రాంగణం దగ్గరే మద్యం సేవించే వారి సంఖ్య పెరిగిపోతుందని ప్రజలు చెబుతున్నారు. పార్కును శుభ్రపరిచిన అధికారులు ఇప్పటికైనా వీధి లైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, గేటుకు తాళం వేయడంతోపాటు సెక్యూరిటీ గార్డును ఏర్పాటు చేసి, ప్రాంగణం ఎదుట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పురపాలక శాఖ - పోలీసు శాఖ సమన్వయంతో నిఘా పెంచి ప్రజలు భయపడకుండా వాకింగ్, వ్యాయామం చేసుకునేలా శాశ్వతంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# బాలాజీనగర్ డివిజన్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

* డివిజన్ కార్పొరేటర్ పి.శిరీష



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : బాలాజీనగర్ డివిజన్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ పి.శిరీష అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్‌లోని బాలాజీ ఎన్‌క్లేవ్‌లో దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ఎట్టకేలకు అడుగు పడింది. డివిజన్ పరిధిలోని కాలనీలో నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులకు శనివారం డివిజన్ కార్పొరేటర్ పి.శిరీష, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాబురావు తో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షల అంచనా వ్యయంతో సుమారు 280 మీటర్ల మేర ఈ పైపులైను పనులను చేపట్టనున్నారు. ఈ సందర్భంగా వారు పూజా కార్యక్రమాలు నిర్వహించి, పనులను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ శిరీషా బాబూరావుతో కలిసి శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎక్కడా రాజీపడకూడదని అధికారులకు, గుత్తేదారులకు సూచించారు. ప్రజాధనం వృధా కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పనుల కారణంగా స్థానికులకు ఇబ్బంది కలగకుండా, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, నిధులు మంజూరు చేయించి దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇన్నాళ్లుగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని, ఇప్పుడు కొత్త లైన్ వేస్తుండటంతో ఊరట లభిస్తుందని బాలాజీ ఎన్‌క్లేవ్ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వైష్ణవి, వాటర్ వర్క్స్ సిబ్బంది, బాలాజీ ఎన్‌క్లేవ్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం

అమరావతి: ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం చైర్మన్లను నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

* పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా కల్యాణం శివశ్రీనివాసరావు
* ఏపీ స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ చైల్డ్ లేబర్ కార్పొరేషన్ చైర్మన్‌గా సత్యనారాయణ రాజు
* ఏపీ అఫిషియల్ లాంగ్వేజ్ కమిషన్ చైర్మన్‌గా విక్రమ్
* ఉర్దూ అకాడమీ కార్పొరేషన్ చైర్మన్‌గా మౌలానా షిబిలీ
* ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్‌గా రామ్‌ప్రసాద్
* పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా మధుబాబు
* స్టేట్ రెడ్డి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్‌గా శంకర్‌రెడ్డి
* కుర్ని, కరికాలభక్తుల వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా మిన్నప్ప
* స్టేట్ షేక్, షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్‌గా ముక్తియార్
* భట్రాజ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా వెంకటేశ్వరరాజు
* పెరిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్‌గా వీరభద్రరావు నియమితులయ్యారు.

# విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



పుట్టపర్తి: సత్యసాయి మహాసమాధిని దర్శించుకోవడం తన అదృష్టమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. సాయి కుల్వంత్ హాలులో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం రాష్ట్రపతి ప్రసంగించారు. "విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. ఆయన బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. ఆయన సందేశంతో కోట్ల మంది భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను" అని రాష్ట్రపతి అన్నారు.

# దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం.. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ఎల్లో అలర్ట్

అమరావతి: మలక్కా దక్షిణ అండమాన్ సముద్రం మధ్య అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా ప్రయాణించి ఈ నెల 24న ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. వాయుగుండం మరింత బలపడే సూచనలు ఉన్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. 48 గంటల్లో రాయలసీమ, దక్షిణకోస్తాలో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి, కడప, జిల్లాల్లో తేలికపాటి వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

# మాపై నమ్మకంతో భూములిచ్చిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగదు

: మంత్రి నారాయణ



అమరావతి: రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కీలక సమావేశం నిర్వహించింది. రాజధానిలోని సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ భేటీ అయ్యింది. ఈ కమిటీలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఉన్నారు. సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అధికారులతో కమిటీ సమావేశమైంది. దీనికి రైతు జేఏసీ ప్రతినిధులు హాజరయ్యారు. రైతులు లేవనెత్తిన అంశాలపై పరిష్కారం దిశగా కమిటీ సమాలోచనలు చేసింది. ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా చేయడమే లక్ష్యమని మంత్రి నారాయణ అన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని పేర్కొన్నారు. గతంలో జగన్ ప్రభుత్వ తీరు వల్ల రాజధానిలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని పెమ్మసాని అన్నారు. సమస్యలన్నీ పరిష్కరించాలని తమ కమిటీకి సీఎం సూచించారని తెలిపారు. "రాజధానిలో చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తాం. సీఆర్డీఏ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జరీబు భూములను గుర్తిస్తారు. గ్రామ కంఠాల సమస్య కూడా పరిష్కరిస్తాం. లంక భూముల సమస్యను జగన్ జఠిలం చేశారు. దీనిపై వైకాపా నేతలు కోర్టులో కేసులు వేశారు. అసైన్డ్ భూములను కొందరు అమ్ముకుంటే జగన్ ప్రభుత్వం తప్పుబట్టి ఆపేసింది. మిగతా ప్రాంతాల్లో అసైన్డ్ చట్టానికి, రాజధానిలో అసైన్డ్ భూములకు వ్యత్యాసం ఉంది. ఈ సమస్య పరిష్కారానికి మూడు నెలల సమయం పడుతుంది. 90 శాతం రైతులకు ప్లాట్ల కేటాయింపు పూర్తయింది. రాబోయే 15 ఏళ్లలో జనాభా పెరుగుదల అంచనాల ప్రకారం మౌలిక వసతులు కల్పిస్తాం. 20 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. వచ్చే జూన్ నాటికి రాజధాని గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తాం, మరో వారం తర్వాత త్రిసభ్య కమిటీ సమావేశమవుతుంది" అని పెమ్మసాని అన్నారు.

# మావోయిస్టులను చంపడం అన్యాయం

: బీవీ రాఘవులు



మావోయిస్టులను చంపడం అన్యాయమని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా నెల్లూరులో వాపపక్షాలు, ప్రజా సంఘాలు చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టుల ఎన్‌కౌంటర్, అరెస్ట్, లొంగుబాటులపై ఆయన స్పందించారు. మావోయిస్టులతో చర్చలు జరపాలని, అలా కాకుండా చంపడమేంటని ప్రశ్నించారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలన్నారు. దేశంలో చేపడుతున్న పీపీపీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌కు నిరసనగా ఈ నెల 26న దేశవ్యాప్త సమ్మెకు వెళ్తున్నామని బీవీ రాఘవులు హెచ్చరించారు.

# రేపు మావోయిస్టుల బంద్..

## ఏజెన్సీ విడిచి వెళ్లండి.. రంపచోడవరం ఏజెన్సీ ఏరియాలో హై అలర్ట్..!

అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ పరిసరాలు ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల 18, 19 తేదీల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. కీలక ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు ఆంక్షలు కూడా అమల్లోకి తెచ్చారు. మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా, మెట్టూరి జోగారావు అలియాస్ టెక్ శంకర్‌తో సహా మొత్తం 13 మంది మావోయిస్టులు మృతి చెందారు. తాజా పరిణామాలతో ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాల ఒత్తిడి పెరగడంతో, ఏపీ సరిహద్దుల వైపు మావోయిస్టుల కదలికలు పెరిగినట్లు నిఘా వర్గాలు సమాచారం అందించాయి. ఈ నేపథ్యంలో ఎన్‌కౌంటర్లకు నిరసనగా మావోయిస్టులు రేపు బంద్‌కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఏదైనా అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రజాప్రతినిధులు, కీలక నేతలు ఏజెన్సీ ప్రాంతాలు విడిచి మైదాన ప్రాంతాలకు వెళ్లాలని పోలీసులు సూచనలు జారీ చేశారు. రంపచోడవరంలోని ప్రధాన రహదారులు, వ్యూహాత్మక ప్రాంతాల్లో గట్టి తనిఖీలు కొనసాగుతున్నాయి. భద్రత విషయంలో ఎలాంటి రాజీపడబోమని పోలీసులు స్పష్టం చేశారు.

# డీజీపీ ఎదుట లొంగిపోయిన 37 మంది మావోయిస్టులు

హైదరాబాద్: తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. మిగతా 34 మంది మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వీరంతా జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చినట్లు డీజీపీ వెల్లడించారు. లొంగిపోయిన వారంతా తమ ఆయుధాలను కూడా అప్పగించినట్లు తెలిపారు. 37 మందికి తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేశారు. ''ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉంది. వీరితోపాటు లొంగిపోయిన మావోయిస్టులందరిపైనా కలిపి మొత్తం రూ.1.41కోట్ల రివార్డు ఉంది. ఆ మొత్తాన్ని వారికే అందజేస్తాం. తెలంగాణకు చెందిన వారికి ప్రభుత్వం ఇస్తున్న పునరావాస ప్యాకేజీ అందిస్తాం.





మిగతావాళ్లు కూడా తొందరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణేశ్, బడె చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారు. వీళ్లంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం'' అని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు.

## పైరసీ కింగ్‌పిన్ ఐ-బొమ్మ రవికి విదేశాల్లో బృందాలు, ఆస్తులపై ఆరా

హైదరాబాద్: సినీ రంగాన్ని, పోలీసులను ఆరేళ్లపాటు ముప్పుతిప్పలు పెట్టిన ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి కేసులో పోలీసుల విచారణ మూడో రోజు ముగిసింది. ఐదు రోజుల కస్టడీలో భాగంగా ఇవాళ.. పైరసీ కింగ్ పిన్ రవికి ఏజెంట్లు, గేమింగ్ యాప్‌ల నిర్వాహకులతో ఉన్న సంబంధాలపై ఆరా తీశారు. ఎవరెవరు సహకరిస్తున్నారు, తెర వెనుక ఇంకెంతమంది ఉన్నారనే విషయాలపై ప్రశ్నించారు. సైబర్ నేరాలకు ఐబొమ్మ సైట్‌ను నేరగాళ్లు వేదికగా మలుచుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సినిమాల సేకరణ, సైట్లలో అప్‌లోడ్‌కి సంబంధించిన వివరాలను పోలీసులు అడిగి తెలుసుకున్నారు. విదేశాల్లో బృందాలు, ఆస్తులు, లింకులపై ఆరా తీశారు.



## భారీ భూ కుంభకోణంపై భాజపా ఎందుకు స్పందించటం లేదు: హరీశ్‌రావు

హైదరాబాద్: పారిశ్రామిక అవసరాల కోసం 50-60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ''భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో.. ఆజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు.. ఎస్‌ఆర్‌ఓ రేట్ల కంటే 100% నుంచి 200% అధికంగా వసూలు చేయాలని ఒక చట్టం చేశాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 శాతానికే అప్పగించాలని చూస్తోంది. 7 రోజుల్లో దరఖాస్తులు? 7 రోజుల్లో ఆమోదాలు? 45 రోజుల్లో పూర్తి క్రమబద్ధీకరణ? ఎవరికి లాభం చేకూర్చడానికి ఈ వేగవంతమైన





ప్రక్రియ? రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు తీరని నష్టం చేస్తున్నారు. రూ.5లక్షల కోట్లు రావాల్సిన భూములకు కేవలం రూ.5వేల కోట్లు మాత్రమే ఎలా వస్తాయి? రెండు సంవత్సరాల బడ్జెట్‌కు సరిపడా నిధులు వచ్చే నిర్ణయాన్ని ఏకపక్షంగా ఎలా తీసుకుంటారు. మంత్రిమండలి, అసెంబ్లీలో చర్చించకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారు? రూ.లక్షల కోట్ల విలువైన భూములను ఆగమేఘాల మీద ఎలా అప్పగిస్తారు? రెండు నెలల్లోనే ప్రక్రియ అంతా పూర్తి చేయటం వెనుక కుట్ర ఏమిటి? భూములను బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తే.. రూ.5లక్షల కోట్లు వస్తాయి. ప్రభుత్వ అవసరాలకు కూడా భూమి లేకుండా ఎలా విక్రయిస్తున్నారు. కాలుష్య కారక పరిశ్రమలను మాత్రమే ఓఆర్ఆర్ అవతలకు పంపించాలనేది పాలసీ. కానీ, ఈ ప్రభుత్వం గ్రీన్ ఇండస్ట్రీలను కూడా బయటికి పంపిస్తోంది. 9,290 ఎకరాల భూముల ద్వారా కాంగ్రెస్ నేతలు జేబులు నింపుకొంటున్నారు. పరిశ్రమల కోసం ఇచ్చిన భూములను మల్టీపర్పస్ అవసరాలకు ఎలా అనుమతిస్తారు. భారీ కుంభకోణంపై కేంద్రంలోని భాజపా ఎందుకు స్పందించటం లేదు'' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై జీవో



హైదరాబాద్: గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో విడుదల చేసింది. సర్పంచి, వార్డు సభ్యుల రిజర్వేషన్ల విధివిధానాలు ఖరారు చేస్తూ జీవో ఇచ్చింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలు జారీ చేసింది. కులగణన ఆధారంగా వార్డు సభ్యుల ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. కులగణన ఆధారంగా బీసీలకు సర్పంచ్ పదవుల్లో రిజర్వేషన్లు ఇస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు సర్పంచ్ పదవుల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. సర్పంచ్ పదవులకు రిజర్వేషన్లను ఆర్డీవోలు ఖరారు చేయనున్నారు. వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు ఖరారు చేయనున్నారు. రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ ద్వారా మహిళా రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు.

## పుట్టపర్తికి బయలుదేరిన రాష్ట్రపతి

హైదరాబాద్: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బేగంపేట్ విమానాశ్రయం నుంచి పుట్టపర్తికి బయల్దేరారు. ఆమెకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి వీడ్కోలు పలికారు. పుట్టపర్తిలో రాష్ట్రపతికి ఏపీ సీఎం చంద్రబాబు స్వాగతం పలకనున్నారు. రాష్ట్రపతితో పాటు శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొననున్నారు.





## ఓఆర్ఆర్‌పై దారుణం.. దైవదర్శనానికి వెళ్తూ మృత్యు ఒడికి

శంషాబాద్: దైవ దర్శనానికి బయలుదేరిన ఓ వ్యక్తిని మృత్యువు కబళించింది. ఈ హృదయ విదారక ఘటన శంషాబాద్ మున్సిపల్ పరిధి పెద్దగోల్కొండ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్‌కు చెందిన కాముని భరత్ (26) అవివాహితుడు. తన కారులో ముగ్గురు బంధువులను తీసుకొని కొల్లాపూర్‌నకు దైవ దర్శనానికి ఓఆర్ఆర్ మీదుగా



బయలుదేరాడు. పెద్దగోల్కొండ ఎగ్జిట్ సమీపంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ట్రక్కు కారును ఢీకొట్టి వెళ్లిపోయింది. రోడ్డు మధ్యలో ఆగిన కారును పక్కన తీసేందుకు ముగ్గురు నెడుతుండగా భరత్ స్టీరింగ్ తిప్పుతున్నాడు. ఈక్రమంలో మరో ట్రక్కు వేగంగా ఢీకొట్టి వెళ్లింది. తీవ్రంగా గాయపడిన భరత్ అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా ముగ్గురికి తృటిలో ప్రమాదం తప్పింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## అనర్హత నోటీసు.. మరికొంత సమయం కోరనున్న దానం!

హైదరాబాద్: పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబును కలిశారు. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అనంతరం ఆయన స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసే అవకాశం ఉంది. స్పీకర్ ఇచ్చిన అనర్హత నోటీసుకు సమాధానం ఇచ్చేందుకు మరికొంత సమయం కోరనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ విషయంపై ఏఐసీసీ పెద్దలతో దానం సంప్రదింపులు చేశారు. ఎమ్మెల్యేగా రాజీనామా, ఇతర అంశాలపై చర్చించినట్లు సమాచారం. తాను రాజీనామా చేస్తే.. తిరిగి తనకే టికెట్ ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరినట్లు తెలుస్తోంది. అనర్హత వేటు వేసేందుకు అవకాశం ఉంటే రాజీనామా చేస్తానని



సన్నిహితులకు దానం చెప్పినట్లు సమాచారం. పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులకు సమాధానాలు ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మరోసారి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 23వ తేదీలోగా సమాధానాలను అఫిడవిట్ రూపంలో స్పీకర్ కార్యాలయంలో అందజేయాలని వాటిలో సూచించారు.

## ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌లో అక్రమాలు జరిగాయి: కవిత

రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ప్రాజెక్టు అలైన్‌మెంట్‌లో మార్పులు జరిగిన తీరుపై మాజీ ఎంపీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత... కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఫిర్యాదు చేశారు. మెదక్ జిల్లాలో కొందరు ముఖ్య నేతలు, భూస్వాముల భూములను రక్షించేలా ప్రాజెక్టులో మార్పులు జరిగాయని ఆరోపించారు. గడ్కరీకి పంపిన లేఖలో అలైన్‌మెంట్ పలు సార్లు మార్చడం వల్ల చిన్న, సన్నకారు రైతులు అధికంగా భూములు కోల్పోతుండగా... పెద్ద భూస్వాములు, రాజకీయ నాయకుల భూములు భూసేకరణకు దూరంగా ఉంటున్నాయని కవిత పేర్కొన్నారు. నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో 57 మంది రైతుల భూముల్లో 56 ఎకరాలు స్వాధీనం చేసుకుంటున్నప్పటికీ భూస్వాముల భూములు ఏమాత్రం ప్రభావితం కాలేదని ఆమె తెలిపారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామంలో 1480 ఎకరాల మొత్తం భూమిలో 1550 మంది చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నారని... ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ గ్రామ రైతుల పొలాలను దాదాపుగా మింగేస్తోందని తెలిపారు.



ఔటర్ రింగ్ రోడ్‌కు ఉత్తర వైపున ఆర్ఆర్ఆర్ దూరం 25 కి.మీలో ఉండగా... దక్షిణ వైపున 40 కి.మీ.కు మించి వెళ్లడం అనుమానాస్పదంగా ఉందని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రాజెక్టు అలైన్‌మెంట్‌పై పునఃసర్వే చేయాలని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సాంకేతిక పరమైన నివేదికను పారదర్శకంగా విడుదల చేయాలని, గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులతో సంప్రదింపులు జరపాలని కోరారు. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ కు దూరంగా సమంగా ఉండాలన్నారు. రైతులకు నష్టం లేకుండా ఉండాలని ఆమె కోరారు. ఈ ప్రాజెక్టు పారదర్శకంగా, సాంకేతికంగా, న్యాయంగా అమలు కావాలని కోరుతున్నామని తన లేఖలో పేర్కొన్నారు.

## తెలంగాణలోని అన్ని జిల్లాలకు డీసీసీ అధ్యక్షుల నియామకం



హైదరాబాద్: తెలంగాణలోని అన్ని జిల్లాలకు డీసీసీ అధ్యక్షులను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన జారీ చేశారు. రాష్ట్రంలోని 33 జిల్లాలతో పాటు, 3 కార్పొరేషన్లకు అధ్యక్షులను నియమించారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ పరంగా 3 జిల్లాలకు డీసీసీ అధ్యక్షులను ప్రకటించారు. డీసీసీ అధ్యక్షుల నియామకంలో కాంగ్రెస్ అధిష్ఠానం సామాజిక సమీకరణలు పాటించింది.

## తెలంగాణలో భూకుంభకోణం.. సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ తీవ్ర ఆరోపణలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారిశ్రామిక భూములను లాక్కుని పెద్ద కుంభకోణానికి తెరలేపుతున్నారని, తెలంగాణలో ఇండస్ట్రీ భూములను బడా వ్యాపార వేత్తలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. శనివారం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పారిశ్రామిక భూములను అప్పనంగా అమ్మి దానితో వచ్చిన కమిషన్లలతో ఢిల్లీకి కప్పం కట్టేందుకు ముఖ్యమంత్రి ఈ కుంభకోణానికి పాల్పడుతున్నారని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో కేసీఆర్ కూడా ఇందిరా పార్క్, ఎన్టీఆర్ స్టేడియం భూములను లాక్కునే ప్రయత్నం చేస్తే అడ్డుకున్నామని గుర్తుచేశారు. పారిశ్రామిక భూములను ప్రజా ప్రయోజనాల కోసమే కేటాయించాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక భూములను బలవంతంగా తీసుకునే పాలసీని మంత్రివర్గం ఉపసంహరించుకోవాలని సూచించారు. తెలంగాణలో ఒక బీజేపీ ఎంపీకి అధిష్టానం నోటీసు ఇచ్చిన అంశం తన దృష్టికి రాలేదని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమిపై ఎక్కడ తప్పు జరిగిందో సమీక్ష చేస్తున్నామని, భవిష్యత్తులో అలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

MOVIE TIME



# వారణాసిలో మ్యూజిక్ అదుర్స్

## ఆరు పాటలుంటాయని హింట్ ఇచ్చిన కీరవాణి

**టాకీస్:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ట్రెండింగ్‌లో ఉన్న సినిమా 'వారణాసి'. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతోన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ మూవీకి సంబంధించిన ప్రతి వార్త క్షణాల్లో వైరల్ అవుతోంది. ప్రజలు కూడా ఈ మూవీపై క్యూరియసిటీతో ఉన్నారు. తాజాగా చిత్ర సంగీత దర్శకుడు కీరవాణి ఈ సినిమాపై మ్యూజికల్ అప్‌డేట్ ఇచ్చారు. గోవా వేదికగా జరుగుతోన్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి) వేడుకలకు హాజరైన కీరవాణి.. 'వారణాసి'లో సంగీతం ఎవరూ ఊహించని స్థాయిలో ఉంటుందన్నారు. 'అభిమానులు ఈ చిత్రంలో అద్భుతమైన సంగీతాన్ని వింటారు. అంతకు మించి ఇప్పుడే ఈ ప్రాజెక్ట్ గురించి ఏం చెప్పలేను. 'వారణాసి'లో మొత్తం ఆరు పాటలు ఉంటాయి. మనం చేసే పని ఏదైనా కానీ.. దానిపై మనకు స్పష్టత, మనపై మనకు నమ్మకం ఉంటే ఏవిషయమూ గందరగోళంగా అనిపించదు. ఒత్తిడిగా కూడా ఉండదు. నాకు ఈ ప్రాజెక్ట్ విషయంలో ఎటువంటి గందరగోళం లేదని చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో 'రణ కుంభ' ఆడియో సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ యూట్యూబ్‌లో ట్రెండ్ సృష్టిస్తోంది. రాజమౌళి తెరకెక్కించే సినిమాలకు ఆయన సోదరుడు కీరవాణి సంగీతం అందిస్తారు. గతంలో వీరిద్దరి కాంబోలో వచ్చిన 'స్టూడెంట్ నెం.1', 'యమదొంగ', 'మగధీర', 'ఈగ', 'బాహుబలి'లోని పాటలు నేటికీ సోషల్‌మీడియా రీల్స్‌లో వైరల్ అవుతూనే ఉన్నాయి.

ఇక వీరి కాంబోలో వచ్చిన 'ఆర్ఆర్ఆర్'లోని 'నాటు నాటు' పాటను ఆస్కార్ వరించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం 'వారణాసి'కి సంబంధించిన ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో పలు భాషలకు చెందిన అగ్రతారలు నటిస్తున్న నేపథ్యంలో దీని బ్జడెట్‌పై వార్తలు వెలువడుతున్నాయి. వీరికి భారీ పారితోషికం ఇవ్వనున్నారని టాక్ వినిపిస్తోంది. ఇక ఈ చిత్రబ్జడెట్ ఏకంగా రూ.1100 కోట్లని ప్రచారం జరుగుతోంది. 2027 వేసవిలో ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



# మహిళలు బలహీనులు కాదు.. బలవంతులు

## నటి రష్మిక మందన్నా కామెంట్స్

టాకీస్: ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో దూసుకెళ్తున్న హీరోయిన్ రష్మిక మందన్నా, భాష ఏదైనా పట్టించుకోకుండా వరుస సినిమా ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోంది. అదే వేగంతో విజయాలు కూడా అందిపుచ్చుకుంటూ స్టార్ హీరో రేంజ్ ఫ్యాన్‌బేస్‌ను సంపాదించుకుంది. తాజాగా విడుదలైన 'గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో మరో హిట్ తన ఖాతాలో వేసుకున్న రష్మిక, సినిమాలకే కాకుండా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉండి అభిమానులతో కంటిన్యూ టచ్‌లో ఉంటుంది. ఇటీవల ఆమె స్త్రీశక్తి గురించి ఓ ఆసక్తికరమైన పోస్ట్‌ను షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. అమ్మాయిలంతా ఏకమై నిలిస్తే ఆ శక్తిని ఎవరూ ఆపలేరని ఆమె స్పష్టంగా తెలిపింది. మహిళల మధ్య ఉండే భావోద్వేగ అనుబంధం వేరే స్థాయిలో ఉంటుందని, మంచి స్నేహితురాలితో దగ్గరైతే జరగబోయే విషయాలు ముందే అర్థమైపోతాయనే ఫీలింగ్ కలుగుతుందని చెప్పింది. స్త్రీలు ఒకరికొకరు మద్దతు ఇస్తే జీవితం మరింత సులభమవుతుందని, వారు బలహీనులు కాదు, ఎంతో ప్రేమతో, బలంతో ఉండే వ్యక్తులని రష్మిక పేర్కొంది. ఎల్లప్పుడూ తనతో ఉండే స్నేహితురాళ్లకు కృతజ్ఞతలు చెబుతూ, ప్రతి ఒక్కరి జీవితంలో కూడా ఇలాంటి మంచి ఫ్రెండ్స్ ఉండాలని కోరుకుంటున్నానని ఆమె చెప్పింది.

# ప్రభాస్ ఫౌజీపై ప్రీక్వెల్ ఊహాగానాలు...

**టాకీస్:** ఇప్పటి వరకు రెబల్ స్టార్ 'ప్రభాస్' సీక్వెల్ మూవీస్ మాత్రమే చేశారు. రెండు భాగాలుగా వచ్చిన 'బాహుబలి' భారీ విజయాన్ని సాధించగా.. నెక్ట్స్ కల్కి 2, సలార్ 2 రెడీ అవుతున్నాయి. ఈ లిస్ట్‌లో రాజాసాబ్ కూడా ఉంది. అయితే ఇవన్నీ సీక్వెల్స్ మాత్రమే. ఇప్పుడు ఓ సినిమాకు ప్రీక్వెల్ ప్రయత్నాలు జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న సినిమాల్లో 'ఫౌజీ' కూడా ఒకటి. సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాకు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది ఆగష్టులో ఈ సినిమా రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు. ఇమాన్వీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ వారు భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. అయితే ఫౌజీ చిత్రానికి ప్రీక్వెల్ చేసే ప్లానింగ్‌లో ఉన్నారట రాఘవపూడి. ఇప్పటి వరకు వచ్చిన ఫౌజీ అవుట్ పుట్ పట్ల ప్రభాస్ చాలా హ్యాపీగా ఉన్నారట. హను వర్క్‌కు ఫిదా అవుతున్నాడట డార్లింగ్.




అందుకే ఆయనతో మరో సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా ఓ టాక్ ఉంది. ఇప్పుడు దాదాపుగా ప్రీక్వెల్ ఫిక్స్ అయినట్టేనని తెలుస్తోంది. అయితే ఫౌజీ రిజల్ట్‌ను బట్టి ఈ ప్రాజెక్ట్ ఉంటుందా?, ఉండదా? అనేది డిసైడ్ కానుంది.

# నాగచైతన్య ఎన్‌సి 24 మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్

**మహేశ్‌బాబు చేతుల మీదుగా నేడు విడుదల**

టాకీస్: అక్కినేని నాగ చైతన్య విరూపాక్ష డైరెక్టర్ కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో నటిస్తోన్న చిత్రం ఎన్‌సి24. ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మైథలాజికల్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీ నుంచి ఇటీవలే బీటీఎస్ వీడియోను షేర్ చేస్తూ.. ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను నవంబర్ 23న లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు స్టన్నింగ్ లుక్‌తో క్రేజీ వార్తను షేర్ చేశారు మేకర్స్.ఎన్‌సీ 24 ఫస్ట్ లుక్‌ను టాలీవుడ్ స్టార్ యాక్టర్ మహేశ్ బాబు లాంచ్ చేయనున్నాడు. నవంబర్ 23న ఆదివారం నాగచైతన్య బర్త్ డే సందర్భంగా ఉదయం 10:08 గంటలకు ఎన్‌సీ 24 టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను లాంచ్ చేయనున్నాడని తెలియజేస్తూ స్పెషల్ లుక్ ఒకటి విడుదల చేశారు. వారణాసి పోస్టర్‌లో చైతూను మహేశ్‌బాబుతో కలిసి డిజైన్ చేసిన పోస్టర్ షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది.



**టాకీస్:** ఆస్కార్ 2026' కు భారత్ తరఫున అధికారిక ఎంట్రీ పొందిన చిత్రం 'హోమ్‌బౌండ్'. 'ది బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్' విభాగంలో సెలెక్ట్ అయిన ఈ సినిమాలో ఇషాన్ ఖట్టర్ , విశాల్ జెత్వా, జాన్వీ కపూర్ ప్రధాన పాత్రధారులు. సెప్టెంబరులో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ అవుతోంది. 23 చిత్రాలను వెనక్కినెట్టి అకాడమీ అవార్డుకు ఎంట్రీ పొందిన 'హోమ్‌బౌండ్'లో ఏముందన్నది చర్చిస్తున్నారు. అది ఉత్తరాదిలోని ఓ గ్రామం. చందన్ కుమార్ (విశాల్ జెత్వా), మహ్మద్ షోయబ్ (ఇషాన్ ఖట్టర్) మంచి స్నేహితులు. వేర్వేరు సామాజిక వర్గాలు, మతాలకు చెందిన వారు సమాజంలో అవమానాలకు గురవుతుంటారు. ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించి, తమకంటూ గుర్తింపు పొందేందుకు ప్రయత్నాలు మొదలుపెడతారు. పోలీసు కావడమే ఇద్దరి లక్ష్యం. అలా కానిస్టేబుల్ పరీక్ష రాసినా.. ఫలితాల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో షోయబ్ ఓ కంపెనీలో ఆఫీస్ బాయ్‌గా చేరతాడు. చందన్ డిగ్రీ చదివేందుకు.. తాను ఇష్టపడిన సుధా భారతి (జాన్వీ కపూర్) చదివే

# ఆస్కార్ ఎంట్రీ పొందిన హోమ్‌బౌండ్




కాలేజీలో జాయిన్ అవుతాడు. ఆ తర్వాత ఊహించని రీతిలో చందన్, షోయబ్ మధ్య మనస్పర్థలొస్తాయి. దానికి కారణమేంటన్నదే కథ. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన సినిమా ఇది. స్నేహం, వివక్ష, ప్రభుత్వ ఉద్యోగానికి ఉండే పోటీ, కొవిడ్ కష్టాలు.. ఇలా పలు పార్శ్వాలతో కూడిన ఈ కథను ఎవరే కోణంలో చూస్తే అదే ప్రధానాంశంగా అనిపిస్తుంది. నెమ్మదిగా సాగినా ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతుంది. స్నేహితులైన చందన్, షోయబ్‌ల లక్ష్యమేంటన్నది ప్రారంభంలోనే అర్థమవుతుంది. ప్రభుత్వ ఉద్యోగానికి ఉండే తీవ్ర పోటీ, పరీక్ష రాసినా ఫలితం తేలకపోతే అభ్యర్థులు పడే మనోవేదన, ఒకవేళ పరీక్షలన్నింటిలో పాస్ అయినా పోస్టింగ్ ఆలస్యం కావడం, చివరకు సర్కారు కొలువుపై ఆశలు వదులుకుని ఏదో ఒక పనిలో చేరడం.. ఇలా మన చుట్టూ జరిగిన, జరుగుతున్న వాటిని కళ్లకు కడుతూ కథలోకి లీనమయ్యేలా చేశారు దర్శకుడు. చందన్ పాత్ర కోణంలో కుల వివక్ష, షోయబ్ పాత్ర వైపు నుంచి మతపరమైన ఇబ్బందులే ప్రధానాంశాలు. స్నేహితుల మధ్య గొడవ జరిగినప్పటి నుంచి స్టోరీ ఎమోషనల్‌గా సాగుతుంది. ఇషాన్, విశాల్ ఒకరికొకరు పోటీ పడి నటించారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.